క్లుప్తంగా

విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల ప్రదర్శన



పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల నిర్వహిస్తున్న దృశ్యం

పెనుబల్లి: మండలంలోని తాళ్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాయల శ్రీనివాసు సహకారంతో శనివారం అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఊటుకూరి శ్రీనివాస్, జ్వాల ప్రకాష్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేటు మూసివేత

చింతకాని: మండలంలోని రామృకృష్ణాపురం వద్ద ఉన్నటువంటి రైల్వే గేటును ఐదు రోజుల పాటు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. మూడో ప్రత్యేకలైన్ పనుల నిమిత్తం ఈ నెల 28వ తేదీ వరకు గేటును మూసివేస్తున్నందున ప్రజలు గమనించాలని కోరారు.

ఘనంగా స్వామివార్ల కల్యాణం

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని శివారు రెడ్డిపాలెం గ్రామంలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ సమేత శ్రీగోపయ్య స్వామి వార్ల కల్యాణాన్ని శుక్రవారం రాత్రి 8గంటల 30 నిమిషాలకు వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రామారావుతో పాటు పురోహితులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా కల్యాణాన్ని పలువురు పుణ్య దంపతుల చేత జరిపించారు. భక్తులకు కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.

శ్రీవిశ్వధర్మక్షేత్రం ప్రతిష్ఠ మహోత్సవం

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు గ్రామంలో ప్రముఖ ఆగమ వాస్తు జ్యోతిష్య సిద్ధాంతి వెల్లటూరి ప్రసాదాచారి ఆధ్వర్యంలోని శ్రీవిశ్వధర్మక్షేత్రం ప్రతిష్ఠ మహోత్సవ పూజలు శనివారం ఘనంగా ప్రారంభించారు. వేదపండితులు తియ్యబిండి కల్యాణ్‌కుమార్ ఆచార్యులు, అత్తలూరి బాలశంకర్‌శాస్త్రీ, గోనుగుంట నాగేశ్వరశర్మ, తుమ్మూరి శ్రీరాం ప్రసాద్, ప్రసాద్‌స్వామి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తల్లాడ: అంజనాపురం, కుర్నవల్లి ఫీడర్లలో మరమ్మతుల దృష్ట్యా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈలు రాజేష్, సుందర్‌కుమార్ శనివారం తెలిపారు. అంజనాపురం పరిధిలోని అంజానపురం, తెలగవరం, బిల్లుపాడు, జగన్నాథపురం, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం, గాంధీనగర్‌తండా గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. అదే విధంగా కుర్నవల్లి పరిధిలోని మల్సూర్‌తండా, రంగం బంజర గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

దేశభక్తిని అలవర్చుకోండి

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు చదువు, సంస్కారంతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలని పూర్ణవికాసం నిర్వాహకులు జె.పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిజ్ఞలోని ప్రతి పదానికి అర్థాన్ని వివరించారు. అనంతరం ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'అమ్మకు అన్నం పెడదాం' ప్రారంభం

వైరారూరల్: మండలంలోని గన్నవరం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'అమ్మకు అన్నం పెడదాం'కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి పి.నాగశ్రీ ప్రారంభించారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకుడు ఆదూరి ఆనందం, సంస్థ సభ్యులు మణి, దావీదు, స్టాలిన్, దేవమణి పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ సభ్యత్వ నమోదు ప్రారంభం

కొణిజర్ల: ఐఎన్‌టీయూసీ అనుబంధ మిషన్ భగీరథ కార్మికుల సమాఖ్య సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం కాంగ్రెస్ పార్టీ ఎల్‌డీఎం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ సూరంపల్లి రామారావు, ఐఎన్‌టీయూసీ వైరా నియోజకవర్గ అధ్యక్షుడు కమతం నాగేశ్వరరావులు ప్రారంభించారు. అనంతరం కొణిజర్ల ఐఎన్‌టీయూసీ మిషన్ భగీరథ కార్మికుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వైరా సబ్‌డివిజన్ ఇన్‌చార్జ్ పర్సా రవి, కార్యదర్శిగా గొడ్డుగొర్ల రమేష్, సహాయ కార్యదిర్శ కాశిమళ్ల నాగబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏదునూరి సురేష్, మండల అధ్యక్షుడు భూక్యా రాంబాబు, ఐఎన్‌టీయూసీ కొణిజర్ల మండల అధ్యక్షుడు దండా రామకృష్ణ, సభ్యత్వ నమోదు కమిటీ చైర్మన్ తలారి రాములు తదితరులు పాల్గొన్నారు.

భళా.. చిత్రకళ

- చిత్రకళతో అబ్బుర పరుస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
- 6వ తరగతి నుంచే శిక్షణ
- రావి ఆకులపై 60 చిత్రాలు

సండే స్పెషల్

సత్తుపల్లిటౌన్: పెన్సిల్.. వాటర్ కలర్స్‌తో పేపర్లపై వేసే చిత్రాలు చూశాం.. ఈ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రావి ఆకులపై, చీరలపై వేసే ఫ్యాబ్రిక్ పెయింట్స్ వేస్తూ అబ్బుర పరుస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రకళలో మేటుగా నిలుస్తున్నారు. పాఠశాలకు చెందిన చిత్రకళ ఉపాధ్యాయుడు ఓలేటి వీనస్ శిక్షణతో విద్యార్థులు గీస్తున్న చిత్రాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. పాఠశాలలోని 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులు ఈ చిత్రకళలో శిక్షణ పొందుతున్నారు.

రావి ఆకులపై 60 చిత్రాలు..


పాఠశాలకు చెందిన 7, 8వ తరగతిలో విద్యార్థులు ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఆసక్తిని పెంచుకొని నైపుణ్యం సాధించారు. చీరలపై వేసే ఈ ఫ్యాబ్రిక్ పెయింటింగ్ రావి ఆకులపై వేస్తూ అబ్బుర పరుస్తున్నారు. జాతీయ నాయకులు, దేవతా మూర్తులు, జంతువులు, ప్రకృతి దృశ్యాలు, పక్షులు, ఓటుపై అవగాహన తదితర 60 పైగా గీసిన చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా గౌతమ్ బుద్ధుడు, రవీంద్రనాథ్ ఠాగూర్, భగత్‌సింగ్, అర్ధనారీశ్వరుడు.., పుడమితల్లి, భ్రూణ హత్యలను తెలిపే చిత్రాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.



రావి ఆకులపై చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

ఔరా అనిపించేలా..

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చిత్రాలలో ఔరా అనిపించేలా చిత్రాలు గీస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ పాఠశాల విద్యార్థులు గతంలోనూ పెన్సిల్, పెన్నులతో షేడింగ్ చిత్రాలు గీసి చిత్ర ప్రదర్శనలు నిర్వహించారు. వాటర్ కలర్స్‌తో పేపర్‌పై పెయింటింగ్స్ వేసి ప్రదర్శించారు. బాపు ఆర్ట్స్ చిత్రాలు 200 గీసి ఎగ్జిబిషన్ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల సహకారంతో ఆర్ట్ గ్యాలరీని ఏర్పాటు చేసి చిత్రాలను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ చిత్రకళ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



రావి ఆకుపై గీసిన ప్రకృతి రమణీయత చిత్రం



రావి ఆకులపై విద్యార్థులు గీసిన చిత్రాలు

నేర్చుకుంటున్నా..



6వ తరగతి నుంచే చిత్రకళపై ఆసక్తితో నేర్చుకుంటున్నాను. ఇప్పుడు బాగా బొమ్మలు గీస్తున్నా.. మొదటి పేపర్‌పై బొమ్మలు వేశా.. ఇప్పుడు రావి ఆకులపై వేయటం నేర్చుకున్నాను. చాలా సంతోషంగా ఉంది.

– సాగర్, 8వ తరగతి విద్యార్థి, సత్తుపల్లి

ఉపాధ్యాయుల సహకారంతో..



పాఠశాల చిత్రకళ ఉపాధ్యాయుడు వీనస్ సహకారంతో పెన్సిల్ షేడింగ్ చిత్రాలు గీశా.. ఇప్పుడు రావి ఆకులపై ప్రకృతి దృశ్యాలు గీశాను. గతంలోనూ అనేక చిత్రాలు గీసి ఎగ్జిబిషన్‌లో పెట్టి బహుమతులు అందుకున్నాను.

– కె.సంతోష్, 7వ తరగతి విద్యార్థి, సత్తుపల్లి

వైస్ చైర్మన్ పదవికి రాజీనామా



పుల్లారావు

సత్తుపల్లి: కిష్టారం సొసైటీ వైస్ చైర్మన్ పదవికి మోదుగు పుల్లారావు శనివారం రాజీనామా చేశారు. ఈ నెల 7న 'సాక్షి'లో 'కిష్టారం వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసం'అనే కథనం ప్రచురితం కావటంతో రాజకీయంగా చర్చానీయాంశమైంది. యాతాలకుంట సొసైటీ డైరెక్టర్, డీసీసీబీ డైరెక్టర్‌గా కొనసాగుతారు. మోదుగు పుల్లారావు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున కీలక నేతగా యాతాలకుంట, రేగళ్లపాడు గ్రామాల్లో వ్యవహరించారు. రాజకీయంగా కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య ఈ ప్రాంతంలో ఘర్షణ వాతావరణం ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో మోదుగు పుల్లారావును రాజకీయ పదవులకు దూరంగా ఉంచేందుకే అవిశ్వాసం పెట్టినట్లు తెలిసింది. అయితే సొసైటీ చైర్మన్ మామిళ్లపల్లి కృష్ణయ్య బీఆర్ఎస్ సానుభూతి పరులే కావటం విశేషం.

27న వైస్ చైర్మన్ ఎన్నిక..

తొమ్మిది మంది డైరెక్టర్లు అవిశ్వాసానికి నోటీసులు ఇవ్వటంతో సొసైటీలోనే తేల్చుకోవాలని జిల్లా సొసైటీ అధికారులు చెప్పటంతో మధ్యమార్గంగా మోదుగు పుల్లారావుతో రాజీనామా చేయించటంతో వివాదం సర్దుమణిగింది. సొసైటీ చైర్మన్ మామిళ్లపల్లి కృష్ణయ్య పుల్లారావు రాజీనామాను ఆమోదించారు. ఈ నెల 27న సొసైటీ వైస్ చైర్మన్ ఎన్నికను చేపట్టనున్నట్లు సొసైటీ వర్గాలు తెలిపాయి. యాతాలకుంటకు చెందిన చింతల లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.



కిష్టారం వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం

'సాక్షి'లో ప్రచురితమైన కథనం

సీసీ రోడ్లకు శంకుస్థాపన

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు, పెద్దగోపవరం, కాచారం, జమలాపురం, రామన్నపాలెం గ్రామాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిధులు, ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన రూ.31లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లకు శనివారం ఎంపీపీ దేవరకొండ శిరీష, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, బాబురావు, బోస్, నాగిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మణరావు, గోపాలరావు, రామాంజనేయులు, పిచ్చిరెడ్డి, నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు, జానీబాషా, రాజీవ్‌గాంధీ, వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

చింతకాని, సీతంపేట గ్రామాల్లో..

చింతకాని: మండలంలోని చింతకాని, సీతంపేట గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ కోపూరి పూర్ణయ్య శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, భాస్కర్, అబ్దుల్ మజీద్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకోరుకొండిలో..

కల్లూరురూరల్: మండలంలోని పెద్దకోరుకొండి గ్రామ పంచాయతీలో మంజూరైన రూ.10లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ, ఇస్సాకు, కాంగ్రెస్ నాయకులు అఖిలాష్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, బాలశౌరి, వెంకటరెడ్డి, మోహన్‌రెడ్డి, రాము పాల్గొన్నారు.

శివుడి విగ్రహం ఆవిష్కరణ



మల్లవరంలో శివుడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎస్సై కొండల్‌రావు, ఎంపీపీ శ్రీదేవి, తదితరులు

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో శనివారం శివుడి విగ్రహాన్ని తల్లాడ ఎస్సై బి.కొండల్‌రావు ఆవిష్కరించారు. మల్లవరం గ్రామ కాంగ్రెస్ నాయకుడు కటికి కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులు కృష్ణయ్య జ్ఞాపకార్థం శ్మశాన వాటిక వద్ద శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని ఎస్ఐ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై కొండల్‌రావు మాట్లాడుతూ కృష్ణయ్య జ్ఞాపకార్థం శివుడి విగ్రహాన్ని నిర్మించి గ్రామంలో వారి కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండపల్లి శ్రీదేవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, ఎర్రి కృష్ణారావు, తోట కృష్ణయ్య, ఎర్రి రాంబాబు, గాదె శేషయ్య, కటికి శ్రీనివాసరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

వైరా/ కొణిజర్ల/ ఏన్కూరు/ కారేపల్లి/ తల్లాడ: ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మరలా పంజాబ్ రైతులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా శనివారం అఖిల పక్ష రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. వైరా రింగ్‌రోడ్డులో, కొణిజర్లలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడారు. ఏన్కూరులోని ప్రధాన సెంటర్‌లో సీపీఎం మండల కార్యదర్శి డి.నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండెబోయిన నాగేశ్వరరావు, కె.నరేంద్రలు మాట్లాడారు. అదే విధంగా తల్లాడలోని రైతు సంఘం నాయకుడు అయినాల రామలింగేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, సత్యనారాయణ, కుటుంబరావు, మాధవరెడ్డి, వెంకటేశ్వర్లు, రాంబాబు, సీపీఎం వైరా నాయకులు సుధాకర్, నాగేశ్వరరావు, చలపతిరావు, రామారావు, సాంబశివరావు, నరసింహారావు, సుధాకర్, మోహనరావు, నర్సయ్య, అమరేందర్, శ్రీనాథ్, సీతారాములు, కృష్ణవేణి, మధు, రవి, మురళి, ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, లక్ష్మి, నాగరాజు, హిమం, వజ్జా రామారావు, దేవప్రకాష్, సీఐటీయూ నాయకులు శ్రీరాములు, రాయుడు, తిరుపతయ్య, కోటయ్య, రాజు, హనుమంతు, అఖిల పక్ష రైతు సంఘం నాయకులు ఎస్.మోహన్‌రావు, లాల్‌మియా, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రాజారత్నం పుల్లమ్మ, వెంకటేశ్వర్లు, రాంబాబు, సత్యం తదితరులు పాల్గొన్నారు.



వైరా: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి: గెస్ట్ లెక్చరర్ల సమస్యలపై తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎస్‌కె రజియసుల్తాన ఆధ్వర్యాన శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయికి వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.42వేల జీతం ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారని, దీనిని అమలు చేయాలని కోరారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పి.సత్యనారాయణ, గెస్ట్ లెక్చరర్లు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, జబీనా, సంధ్య, ప్రియాంక, నిక్కత్, సంపత్, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కారేపల్లి: మండలంలోని మత్స్యకారులుగా జీవిస్తున్న ముదిరాజ్‌ల సభ్యత్వాలను మత్స్య సొసైటీలలో రద్దు చేయడం సరికాదని.. వెంటనే పునరుద్ధరించాలని ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. కారేపల్లి మండంలోని గేట్ కారేపల్లి, యర్రబోడు, మాణిక్యారం, మాధారం, గాదెపాడు గ్రామాలలోని మత్స్య సొసైటీల్లో గతంలో తొలగించిన ముదిరాజ్‌ల సభ్యత్వాలను పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రవి, సత్యనారాయణ, కొండయ్య, వీరయ్య పాల్గొన్నారు.


పరిశుభ్రతపై అవగాహన

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, గ్లోబ్‌హంట్ ఫౌండేషన్ ఆధ్వర్యాన శనివారం మెనుస్ట్రువల్ హైజిన్ అంశంపై ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థునులు నెలసరి సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ ఎగ్జిక్యూటివ్ నిత్యచౌదరి అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ కె.విజయ్‌కుమార్, కన్వీనర్ సుభాషిణి, డాక్టర్ ఎం.మాధవి, రాజ్యలక్ష్మి, ప్రభావతి పాల్గొన్నారు.

పరామర్శ

తల్లాడ: మండలంలోని బిల్లుపాడు గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కృష్ణమూర్తిని శనివారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు పరామర్శించారు. జక్కంపూడి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది.. బిల్లుపాడు గ్రామానికి రాగా ఆయన్ని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తల్లాడ ఎంపీపీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.వెంకట్‌లాల్, కోటారెడ్డి, చలపతిరావు, మురళి పాల్గొన్నారు.

సంకల్పయాత్రను జయప్రదం చేయండి



బోనకల్: యాత్ర పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ

వైరా/బోనకల్: ఈ నెల 26న వైరా నియోజకవర్గంలో నిర్వహించే బీజేపీ విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం వైరాలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అదే విధంగా సంకల్పయాత్ర బోనకల్ మండలానికి ఈ నెల 27వ తారీకు చేరుకుటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మండలంలోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు, కార్యకర్తలు యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వైరా నియోజకవర్గ నాయకులు ఆలె భద్రయ్య, మనుబోలు వెంకటకృష్ణ, వెంకట్ యాదవ్, ఓర్సు శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, సురేష్, బిక్షపతి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు సైన్స్‌ఫెయిర్ దోహదం



విశ్వశాంతి పాఠశాలలో ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: విద్యార్థుల్లో సృజనాత్మకత, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు సైన్స్‌ఫెయిర్ దోహదపడుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెయిర్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం విద్యార్థి బొర్రా మన్విత్‌కు చాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అందించారు. ఆతర్వాత ద్వారకాపురి కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని స్వామి కల్యాణ మహోత్సవంతో పాటు బేతుపల్లిలోని అన్నపూర్ణనంద స్వామి పీఠంలో జరిగిన పూజలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈకార్యక్రమాల్లో పి.నాగేశ్వరరావు, బి.మధుసూదన్‌రాజు, ఎస్.సత్యనారాయణ, చల్లారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీరవెల్లికి అభినందన..

కల్లూరురూరల్: మండలంలోని కప్పలబంధంకు చెందిన బీరవెల్లి మాధవరావును ఎమ్మెల్యే రాగమయి అభినందించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాగమయి విజయం సాధిస్తే ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా గౌరీపట్నంలో మేరీమాత దివ్యక్షేత్రాన్ని 176 మెట్లు ఎక్కుతానని ప్రకటించిన ఆయన ఇటీవల మొక్కు చెల్లించుకోగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అభినందించారు. ఆతర్వాత గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఆక్రమణలు తొలగింపు



శికం భూమిలో ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

వైరా: వైరా రిజర్వాయర్ శిఖం భూమిలోని అక్రమంగా వేసిన గుడిసెలను శనివారం అధికారులు తొలగించారు. గత రెండు రోజుల క్రితం మున్సిపాలిటీ పరిధిలోని 2, 3 వార్డులలో నివాసం ఉండే కాలనీ వాసులు అక్రమంగా గుడిసెలు వేయగా.. శుక్రవారం వారందరికీ అధికారులు నోటీసులు జారీ చేశారు. రెవిన్యూ అధికారులు తహసీల్దార్ కేవీ శ్రీనివాస్, ఐబీ డీఈ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వేణు ఆధ్వర్యంలో శనివారం గుడిసెల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణకు పాల్పడితే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని, ఇండ్లు లేని నిరుపేదలు తహసీల్, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే లబ్ధిదారులను గుర్తించి ఇండ్ల పట్టాలు ఇస్తామని పేర్కొన్నారు.

డొంకరోడ్ల ఆక్రమణలపై విచారణ ..



బత్తులపల్లిలో ఆక్రమణలో ఉన్న డొంకరోడ్లను పరిశీలిస్తున్న అధికారులు

కల్లూరురూరల్: గ్రామాల్లో డొంకరోడ్ల ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు మండల అధికారులు విచారణ చేపట్టారు. బత్తులపల్లి గ్రామంలోని గత 30 సంవత్సరాల క్రితం ఉన్న డొంక రోడ్ల సర్వే మ్యాప్‌ల ఆధారంగా ప్రస్తుతం అవి వాడుకలో ఉన్నాయా.. ఆక్రమణలో ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంపీడీఓ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ మురళీధర్‌రావు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అన్వర్, ఏఈ పుల్లారావు, ఈజీఎస్ ఏపీఓ హేమమాలిని పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

సత్తుపల్లిటౌన్: మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి అన్నారు. స్థానిక ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆస్తిహక్కు, గృహహింస చట్టం, బాల్య వివాహాలు, బాలకార్మికులు తదితర అంశాలపై ఆమె వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు చట్టాలపై అవగాహన పెంచుకున్నట్లైతే స్థానిక మహిళలకు వివరించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీనివాస్, సీడీపీఓ ఎ.కొండమ్మ, న్యాయవాదులు విజయ్‌కుమార్, దాసు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడికి గురికావొద్దు..

ఎర్రుపాలెం: విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దని మీనవోలు పల్లె దవాఖాన డాక్టర్(ఎంఎల్‌హెచ్‌పీ) సమీర అన్నారు. మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం టెన్త్ క్లాస్, ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు మానసిక ఒత్తిడిపై అవగాహన కల్పించారు. పరీక్షల సమయంలో ఒక ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని, సమయానికి నిద్ర, ఆహారం తీసుకోవాలన్నారు. ఆటలు, మెడిటేషన్‌తో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చన్నారు. ఏదైనా సమస్యలు వస్తే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ సదాశివరావు, పాఠశాల ప్రిన్సిపాల్ కె.సరిత, సూపర్ వైజర్లు జె.వెంకటేశ్వరరావు, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి ఏఎన్ఎంలు స్నేహ, ప్రభావతి, ఆశ కార్యకర్తలు విజయ, హైమవతి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు మిస్ట్ విద్యార్థులు ఎంపిక



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

సత్తుపల్లిరూరల్: స్థానిక మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సీయోన్ ఆటో మోటివ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో హెచ్ఆర్ కె.సునీల్, బృందం పర్యవేక్షణలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌కు బీటెక్ ఫైనలీయర్ చదువుతున్న వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను శనివారం కంపెనీ ప్రకటించింది. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ట్రైనీ ఇంజనీర్లుగా రూ.3 లక్షల వార్షిక వేతనంతో వివిధ విభాగాల నుంచి మొత్తం 39 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ప్లేస్‌మెంట్స్ సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.ఉదయ్‌కిరణ్ భార్గవ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం



బొజ్జ గాంధీ స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ముదిగొండ: దేశాన్ని ఫాసిస్ట్ హిందుత్వ దేశంగా మార్చేందుకు సంఘ్ పరివార్, బీజేపీ యత్నిస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మండలంలోని అయ్యగారిపల్లిలో శనివారం సీపీఎం నాయకుడు బొజ్జా గాంధీ స్మారక స్తూపాన్ని తమ్మినేని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో మత రాజకీయాలు చేస్తున్న బీజేపీని వచ్చేఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు పిల్లిమొగ్గలు వేస్తోందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, బండి రమేష్, కె.కుటుంబరావు, బండి పద్మ, భట్టు పురుషోత్తం, మంకెన దామోదర్ పాల్గొన్నారు.